## పోలంరాజు శారద




# అచ్చు తప్పు తంటా

"ఒరేయ్ ప్రసాద్... వచ్చావా! అమ్మాయి వీణా అబ్బాయొచ్చాడమ్మా" నేను ఆఫీసునుండి వస్తూండగానే అమ్మ సంతోషంగా ఎదురొచ్చింది.

"ఏంటమ్మా! బహు హుషారుగా కనిపిస్తున్నావు. ఏమిటో విశేషం" నవ్వుకుంటూ లోపలికి గదిలోకి వెళ్లాను. బాత్రూంలోకి వెళ్ళి కాళ్ళు, చేతులు కడుక్కొని బట్టలు మార్చుకొని వచ్చేటప్పటికి వీణ ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ మంచినీళ్ళ గ్లాసుతో ఎదురొచ్చింది మొహం కళకళల్లాడుతూ వుంది.

మంచినీళ్ళు తాగుతూ హాల్లోకి వచ్చి కూర్చున్నాను.

"ఏవిటో అత్తాకోడళ్ళు ఇద్దరూ అంత ఆనందంగా వున్నారు. ఏదైనా కొత్తచీరల షాపింగ్‌కెళ్ళొచ్చారా ఏంటి"

"చాల్లేరా నీ వేళాకోళం. అమ్మాయ్, వాడికి స్వీట్ పెట్టి ఆ కబురు చెప్పు"

"వద్దు అత్తయ్యా, మీరే చెప్పండి. నాకు సిగ్గేస్తోంది"

"ఏమిట్రా మీ గోల! ఏదో సస్పెన్స్ సీరియల్ కథ చెబుతున్నట్టు..."

"ఈ రోజు వీణను డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళాను"

"అదేమిటి, నాకు మాట మాత్రం అయినా అనారోగ్యమని చెప్పలేదే? ఏం వీణా ఏమయ్యింది?"

"ఓరి పిచ్చికుంకా, ఇంకా అర్థం కాలేదా? నేను నాయనమ్మనవుతున్నాను"

ఒక్క సెకండ్ గుండె కొట్టుకోవటం ఆగింది. విన్నది నిజమేనా? ఇదెట్లా సంభవం.

"ఏవిట్రా అట్లా అయిపోయావు నువ్వు తండ్రివవుతున్నావు. ఇప్పుడు వీణకు నాలుగవ నెల"

తేరుకొని "ఏం వీణా నాలుగవ నెల వచ్చేదాకా నా దగ్గర దాచావా?" నిష్ఠూరంగా అన్నాను.

"దాచటం కాదండి. నాకు అనుమానం కూడా లేదు. ఇన్నాళ్ల తర్వాత ఇప్పుడు ఇట్లా జరుగుతుందని అనిపించలేదు. ఎప్పటిలాగా ఆలస్యం అయిందనుకున్నాను. ఈమధ్య కాస్త నలతగా వుంటే చెకప్ కెళ్ళినప్పుడు తెలిసింది"

నిజమే. మా పెళ్ళయి ఎనిమిది సంవత్సరాల పైగానే అవుతున్నది. ఏ కారణంచేతో పిల్లలు పుట్టలేదు. ఇద్దరం అన్ని పరీక్షలూ చేయించుకున్నాము. పాపం అమ్మ, వీణ మొక్కని దేవుళ్ళు లేరు. ప్రదక్షిణాలు చేయని చెట్టులేదు. ఇంక అంతే ప్రాప్తం అని సరిపెట్టుకుంటున్న తరుణంలో ఈ వార్త అశనిపాతంలా తగిలింది.

అక్కడినుండి నాకు చాలా ఆందోళనగా వుంది. భయంగా కూడా వున్నది. మనసు పరిపరి విధాల ఆలోచనల వైపు పోతున్నది. కానీ నన్ను నేనే తిట్టుకుంటూ తేరుకుంటున్నాను. అయినా ఇంకా అయిదు నెలల తరువాత సంగతి. ఏ నిమిషాన్నైనా ఏదైనా జరగవచ్చు. తొందర ఎందుకు? వేచి చూద్దాం అని మనసును సరిపెట్టుకున్నాను.

ఆ రోజు దగ్గరికి వస్తూ వున్నది. కంగారు ఇంకా ఎక్కువౌతున్నది. వీణ పురిటికి పుట్టింటికి వెళ్ళింది. కానీ అమ్మ దృష్టినుండి నా ప్రవర్తన తప్పించుకోలేకపోయింది.

"ఓరి పిచ్చి నాయనా, అంతా సవ్యంగానే జరుగుతుంది. ఎందుకురా అంత కంగారుపడతావు?" అంటూ నచ్చచెప్పబోయింది. కానీ నా కంగారుకు కారణం, పాపం ఆ పిచ్చితల్లికి ఏం తెలుసు?

చిన్న మామయ్య వూరినుండి వచ్చాడు. నాకు మామయ్యకు ఐదేళ్ళే తేడా. అందుకే మామా అల్లుళ్ళ కన్నా ఎక్కువ ఫ్రెండ్స్ లాగానే వుంటాము.

సాయంత్రం, "ఒరేయ్ ప్రసాద్, అట్లా టాంక్ బండ్ వైపు వాకింగ్ పోదాము వస్తావా" అంటూ బయల్దేరదీసాడు.

"ఇప్పుడు చెప్పు. నీ ఆందోళనకు కారణం. వీణకు సుఖప్రసవం అవుతుందా లేదా అనేనా లేక మరేదైనా కారణం వుందా? నాకెట్లా తెలుసనుకుంటున్నావా? మీ అమ్మ పాపం ఈ నాలుగు నెలలనుండి నీ ప్రవర్తన గురించి నాకు చెపుతూనే వుంది. కోడలి ఆరోగ్యం గురించి కన్నా నీ ప్రవర్తన గురించే దిగులు పడుతున్నది. ఇప్పుడైనా చెబుతావా, ఏమీ లేదని కొట్టి పారేస్తావా?"

ఇంక గుండెలో ఈ బరువును ఎవరి దగ్గరైనా దింపుకోవటానికి ఇంతకన్నా మంచి అవకాశం లేదనిపించి, "ఇన్ని సంవత్సరాలైనా పిల్లలు పుట్టకపోయేటప్పటికి అమ్మ పాపం బెంగపడిపోసాగింది. అసలు నాకు సంతాన యోగం వుందోలేదోనని మన దీక్షితులుగారి దగ్గరకు వెళ్ళాను" అని మొదలెట్టి అప్పుడు జరిగిన సంఘటన అంతా వివరించాను.

"ఓరి పిచ్చివాడా! వాళ్ళేమైనా దేవుళ్ళా! అన్నవన్ని జరిగేటట్టుగా వుంటే ఇంక ఈ ప్రపంచంలో జరగబోయే అన్ని సంగతులు ముందే తెలుసుకోవచ్చు. ఆయన మాటలు పట్టుకొని దిగులు పడుతున్నావా?"

"లేదు చిన్నమామా! నీకు కూడా దీక్షితులు గారి గురించి తెలియనిదేముంది? నేను పుట్టక ముందు నుండే అమ్మానాన్నకు అన్ని విషయాలు ఆయన చెప్పినట్టే జరుగుతున్నాయి. ఇంక నా విషయానికొస్తే నా చదువు, వుద్యోగం, పెళ్లి అన్ని సరిగ్గానే జరిగాయి కదా. మరి ఇప్పుడు..."

"అంటే వీణను అనుమానిస్తున్నావా?" మొహం చిట్లించి అడిగాడు మామయ్య.

"నాకేమీ అర్థం కావట్లేదు. వీణను అనుమానించటం లేదు. కానీ కాన్పు లోపలే ఏదైనా జరుగుతుందేమోనని భయపడుతున్నాను"

"అంత మథనపడే బదులు ఇంకొక్కసారి ఆయన దగ్గరకెళ్ళి జరిగింది చెప్పకపోయినావా?"

"అవును నిజమే. ఈరోజే వెళ్ళివస్తాను. నువ్వు కూడా తోడు వస్తావా?"

"నేనెందుకులే కాని, నువొక్కడివే వెళ్ళిరా. నేనింటికి వెళ్ళి నీ కోసం వెయిట్ చేస్తాను"

సాయంత్రం నేను వెళ్ళేటప్పటికి దీక్షితులుగారు తీరిగ్గా కూర్చొని వున్నారు. ఆయన వయోవృద్ధులు. డెబ్భైకి పైబడ్డ వయసు. ముఖంలో వర్చస్సు. చూడ

గానే దండం పెట్టాలనిపించేలాగా వుంటారు.

"రారా ప్రసాదు. ఏంటీ శుభవార్త పట్టుకొచ్చావా? కూర్చో. అదేమిట్రా మొహం అట్లా వాడిపోయిందే? ముందర మంచినీళ్ళు తాగు" ప్రశ్నల వర్షం కురిపిస్తూ జగ్‌లో నుండి మంచినీళ్ళు గ్లాసులోకి వంపి ఇచ్చారు.

నీళ్ళు తాగి తేరుకొని చేతిలో ఉన్న కాగితాలు ఆయనకు అందించాను.

"ఏవిట్రా ఈ కాగితాలు? అరే ఇవి నేను రాసిన నీ జాతకమేగా? అయినా నీ జాతకచక్రం నాకు కంఠోపాఠమే. చూడాల్సినది ఏదీ లేదు"

"ముందర అందులో రాసినది చదవండి. అవి నేను మీ చేతికెందుకు ఇచ్చానో మీకే అర్థమవుతుంది"

అర్థం కానట్టు నా మొహం వంక ఒక్క సెకండ్ చూసి కాగితాలు తెరిచారు. అయోమయంగా వాటి వంక చూసి తిరిగి మొదటి కాయితంపైన రాసి వున్న వివరాలు చదివారు. ముడుచుకున్న మొహం కొంచెం వికసించింది.

"ప్రసాదు, నీ పుట్టిన తేదీ ఏమిట్రా?" జవాబు చెప్పాను.

"నీ నక్షత్రం ఏమిటి?"

దానికి కూడా జవాబు చెప్పాను.

ఆయన నవ్వాడు. "నువ్వు ఒక పదిహేను నిమిషాలు కూర్చోనుంటావా. ఒక చిన్న పని వుంది" ఇక్కడ టెన్షన్‌తో చస్తుంటే ఆయనకు నవ్వెట్లా వస్తున్నదో. అయినా ఆరాటం అణచుకొని కూర్చున్నాను.

ఆయన ఫోనందుకొని "నేను దీక్షితులు మాట్లాడుతున్నాను"

"......"

"ఒక్కసారి నా ఇంటికి రా. నీతో అర్జెంట్ పని వచ్చింది. ఎంతసేపట్లో రాగలుగుతావు"

"......."

"గుడ్. అది ఈ పక్కనేగా. ఐదు నిమిషాలలో వచ్చేయగలవు కదా. ఆ ఇంకో విషయం. నేను నీకు రాసిచ్చిన కాయితాలు కూడా పట్టుకొనిరా! వుంటా"

దాదాపు నా వయసే వున్న ఒకతను లోపలకు వచ్చాడు. జబ్బుపడి లేచినవాడిలాగా వున్నాడు. రాగానే దీక్షితులగారికి నమస్కారం చేసి కూర్చున్నాడు.

"ఏవిటయ్యా, అట్లా అయిపోయినావు. ఈమధ్య ఏదైనా అనారోగ్యం వచ్చిందా?"

"ఏం చెప్పమంటారు గురువుగారు. గత ఆరునెలలుగా ఇల్లు ఒక నరకంలా మారింది" అనుమానంగా నా వైపు చూసాడు.

"ఫరవాలేదులే చెప్పు, మనవాడే"



"గురువుగారూ, అంతా అల్లకల్లోలంగా వుంది. ఆరునెలల క్రితం నా భార్యకు గర్భసంచి తీసేయవలసి వచ్చింది. తరువాత ఒకనాడు ఆమె నా కాయితాలు సర్దుతూ వుంటే మీరు రాసిచ్చిన జాతక కాయితాలు కనిపించాయి. అందులో నాకు ఈ సంవత్సరం సంతానం కలుగుతుందని చదివింది. అప్పటినుండి నా మీద ఒకటే అనుమానం. తనవల్ల సంతానం కలిగే అవకాశం లేదు. నాకేమో సంతానయోగం వుంది. నేను వేరే ఎవరితోనో సంబంధం పెట్టుకున్నానేమోనని, లేకపోతే తనకు తెలియకుండా రెండో పెళ్ళి చేసుకున్నానేమోనని అనుమానంతో నాకు రోజుకొక నరకం చూపిస్తున్నది. అటువంటిది ఏదైనా వుంటే చెప్పండి. తెచ్చి పెంచుకుందాము అంటుంది. ఏం చేయాలో పాలుపోవటం లేదు"

"అబ్బాయిలూ... ఇదంతా చిన్న పొరపాటువల్ల జరిగిందర్రా. మీరిద్దరిదీ దాదాపు ఒకటే కథ. గత యేడు మీరిద్దరు నా దగ్గరకు వచ్చారు. ఇద్దరిదీ ఒకటే సమస్య. సంతానయోగం వుందా లేదా అని. అప్పుడు నేను మీ ఇద్దరి జాతకాలు క్షుణ్ణంగా పరిశీలించి రాసిపెట్టాను. అనుకోకుండా నేను వూరు వెళ్ళవలసి రావటంతో మా పెద్దబ్బాయికి అన్ని జాతకాలు కవర్లలో పెట్టి, వచ్చినప్పుడు ఎవరిది వారికి ఇవ్వమని చెప్పాను. కానీ ఇక్కడ మీ ఇద్దరి పేర్లు ప్రసాదులే...ఇంకా విచిత్రమేంటంటే, ఒకరు మోచర్ల ప్రసాదు అయితే మరొకరు మాచర్ల ప్రసాదు. ఆ కవర్లమీద చూసుకోండి. మోచర్లకు, మాచర్లకు ఇక్కడ అక్షరమే తేడా. అవి ఏ ఇంకా ఓ. ఆ పేర్లు తెలుగులో రాసి వుంటే ఈ గందరగోళం వుండేది కాదు. అవి ఇంగ్లీషులో రాసేటప్పటికి ఏ అక్షరం ఓ అక్షరం కనుక్కోలేక ఒకరి కాయితాలు మరొకరికి పోవటాన ఈ మనస్తాపాలు కలిగాయి. ఇంకో విశేషం కూడా వుంది. మీమీ గ్రహస్థితుల వల్ల మీ ఇద్దరికీ కూడా ఈ ఆరునెలలపాటు మానసిక వ్యధ కూడా వుంటుంది. కనుక కొంత సంయమనం పాటించవలసి వుంటుంది అని కూడా రాసాను. చూసుకున్నారా"

ఇద్దరి మొహాల్లో కాస్త కళ వచ్చింది. "ఇవిగో, మీ మీ కాయితాలు. మీరే కనక కాస్త వివరంగా మొదటి పేజీ చూసి వుంటే అప్పుడే మీ అనుమానాలు నివృత్తి అయ్యేవి. ఇక్కడ మీ పేర్లే కాకుండా మీ పుట్టినతేదీ సమయం నక్షత్రం అన్ని వివరాలు వుంటాయి. కాని మీమీ జాతకాలు ఎల్లా వున్నాయో తెలుసుకోవాలనే ఆరాటం కొద్దీ ఆ వివరాలేమీ చూసుకోలేదు.

అయినా బుద్ధి కర్మానుసారిణి అంటారు. మీ ఇద్దరికి ఆ మనస్తాపం అనుభవించవలసిన యోగం వుండబట్టి కూడా అల్లా జరిగింది. అయినా ఇందులో నా తప్పే ఎక్కువ వుందర్రా. నన్ను మన్నించండి"

"అయ్యో ఎంతమాట గురువుగారూ. ఇప్పుడంతా సర్దుకుంది కదా"

లోపలికి వచ్చినప్పుడు నా మొబైల్ మ్యూట్‌లో పెట్టి వైబ్రేషన్ మోడ్‌లో వుంచాను. అప్పటికే నాలుగు సార్లు వైబ్రేట్ అయింది కాని మర్యాద కాదని ఫోన్ తీయలేదు. ఇప్పుడు మళ్ళీ మోగటంతో ఎత్తాను.

మా మామగారు, "అల్లుడుగారూ, శుభవార్త! నాకు మనమడు పుట్టాడు"

నా మొహంలో ఆనందం చూసి, "ఏరా, కొడుకు పుట్టిన వార్త అందిందా" ఆయన సంతోషంగా అడిగారు.

ఇల్లు చేరి విషయమంతా అమ్మకు, మామయ్యకు వివరించాను.

"ఓరి, పిచ్చి నాయనా! ఎంత వ్యధ పడ్డావురా. ఈ సంగతి అప్పుడే నాతో అని వుంటే అప్పుడే కనుక్కునే దాన్ని కదరా" అంది అమ్మ కళ్ళుతుడుచుకుంటూ.

"అమ్మా! మన బట్టలు సర్దేయి. వెంటనే వీణను, బాబును చూడాలి" హడావుడి చేసాను.


# ఆంధ్రా యూనివర్శిటీ
# స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్

(డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కౌన్సిల్, న్యూఢిల్లి వారిచే గుర్తింపబడినది)

**బి.ఎ. / బి.కామ్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన, డిసెంబర్- 2010 సరళీకృత ప్రవేశం ప్రకారం బి.ఎ./బి.కామ్ డిగ్రీలలో చేరడానికి సాంప్రదాయక విద్యా సంబంధమైన అర్హతలు అక్కర్లేదు.**

స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో 2011 క్యాలెండర్ సంవత్సరానికి బి.ఎ./బి.కామ్. డిగ్రీ కోర్సులలో ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశం పొందుటకు భారతదేశంలో నివశించే అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.

ప్రవేశ పరీక్షకు హాజరగుటకు కనీస విద్యాసంబంధమైన అర్హతలు అక్కర్లేదు, కానీ తే. 01-01-2011 దినాటికి 18 సంవత్సరములు నిండి ఉండాలి. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థులు స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో బి.ఎ/బి.కామ్ మొదటి సంవత్సరంలోనే ప్రవేశం పొందగలరు.

**ముఖ్యమైన తేదీలు**

1) దరఖాస్తు స్వీకరించు ఆఖరి తేదీ ........ 15-11-2010
2) అపరాధ రుసుము రూ.100/-లతో ........ 10-12-2010
3) ప్రవేశ పరీక్ష తేదీ ........ 19-12-2010
4) పరీక్ష ఫీజు ........ రూ. 150/-లు
5) దరఖాస్తు ధర ........(By Post) పోస్టు ద్వారా రూ. 80/-
........(In Person) స్వయంగా రూ. 50/-

తేది **22-09-2010** నుండి దరఖాస్తులు ఇవ్వబడును. ప్రవేశం కోరుకొనే అభ్యర్థులు దరఖాస్తు ఫారముల కొరకు రిజిస్ట్రార్, ఆంధ్రాయూనివర్శిటీ, విశాఖపట్నం - 530 003 అనే పేరు మీద రూ. 80/-లకు బ్యాంకు డి.డి. తీసి డైరెక్టర్, స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఆంధ్రాయూనివర్శిటీ, విశాఖపట్నం-3 కి పంపాలి. దీనితోపాటు తమ స్వంత చిరునామా వ్రాసిన 9"X 6" కొలతలు గల కవరు (తపాలా బిళ్లలు అంటించకుండా) పంపాలి. లేదా అభ్యర్థులు స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఆంధ్రాయూనివర్శిటీ దరఖాస్తు విక్రయ స్థానంలో రూ. 50/- చెల్లించి నేరుగా దరఖాస్తు పొందవచ్చును. లేదా దరఖాస్తు ఫారాలు క్రింది ప్రకటించిన కళాశాలలలో కూడా పొందవచ్చును. అయితే రిజిస్ట్రార్, ఆంధ్రాయూనివర్శిటీ, విశాఖపట్నం - 3 అనే పేరు మీద రూ.50/- లకు డి.డి. తీసి ఆ కళాశాలలలో ఇచ్చి దరఖాస్తు పొందవలెను. **పోస్టల్ ఆర్డర్లు, మనియార్డర్లు మరియు చెక్కులు అంగీకరించబడవు.**

(1) ఎస్.కె.బి.ఆర్. కళాశాల, అమలాపురం (2) ఎ.ఎమ్.ఎ.ఎల్. కళాశాల, అనకాపల్లి (3) డి.ఎన్.ఆర్ కళాశాల, భీమవరం (4) ఆర్.ఎస్.ఆర్ & కె.ఆర్.ఆర్. కళాశాల, బొబ్బిలి (5) వి.ఆర్.ఎస్ & వై.ఆర్.ఎన్. కళాశాల, చీరాల (6) సర్.సి.ఆర్. రెడ్డి కళాశాల, ఏలూరు (7) ఎ.సి. కళాశాల, గుంటూరు (8) పి.ఆర్. ప్రభుత్వ కళాశాల, కాకినాడ (9) సిల్వర్ జూబిలీ కళాశాల, కర్నూలు (10) నోబుల్ కళాశాల, మచిలీపట్నం (11) వై.ఎన్.ఎమ్. కళాశాల, నర్సాపూర్ (12) ఎస్.ఎస్. & ఎన్. కళాశాల, నర్సారావుపేట (13) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నరసన్నపేట (14) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సీపట్నం (15) సర్వోదయ కళాశాల, నెల్లూరు (16) సి.ఎస్.ఆర్.శర్మ కళాశాల, ఒంగోలు (17) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాడేరు (18) ఎస్.కె.వి.పి. & కె.ఎస్.ఆర్. కళాశాల, పెనుగొండ (19) ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, రాజమండ్రి (20) ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), శ్రీకాకుళం (21) వి.ఎస్.ఆర్. & ఎన్.వి.ఆర్. కళాశాల, తెనాలి (22) ఎ.కె.ఆర్.జి. డిగ్రీ & పి.జి. కళాశాల, నల్లజెర్ల (23) శాతవాహన కళాశాల, విజయవాడ (24) ఎమ్.ఆర్. బాలుర కళాశాల, విజయనగరం (25) ఆర్.జి.కేడియా కాలేజ్ ఆఫ్ కామర్స్, ఛాదర్‌ఘాట్ బ్రిడ్జి దగ్గర, హైదరాబాదు (26) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలి (27) జి.సి.ఎస్.ఆర్. డిగ్రీ కళాశాల, రాజాం (28) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇచ్ఛాపురం.

*నోట్ : దరఖాస్తులు మా వెబ్‌సైట్ నుండి కూడా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.*

విశాఖపట్నం
తేది : 19.9.2010

**www.andhrauniversity.info/sde**

**డైరెక్టర్**